DD9 వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం 16-02-2026

- రాజకీయంలో పదవులు శాశ్వతం కాదు
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- సమిష్టి నిర్ణయాలతోనే మధిర పట్టణ అభివృద్ధి
- చైర్మన్ ఎంపికపై మంత్రి కొండా సురేఖ ప్రకటన చేస్తారు..
- విప్‌గా కోన ధని కుమార్ నియామకం

## ప్రజల హృదయాలు గెలిచిన వారే నిజమైన నాయకులు



5



# బయక్కపేట ఆశ్రమానికి ప్రగతివెలుగు...

## గొత్తికోయ పిల్లలకు విద్యాబుద్ధులు

- దట్టమైన అడవుల్లో గొత్తికోయ గూడెలు
- అక్షరజ్ఞానం లేక అడవులపై ఆధారపడి జీవనం
- 5–30 కి.మీ దూరం నుంచి పిల్లలకు అడ్మిషన్
- హెడ్మాస్టర్, ఉపాధ్యాయుల కృషితో ల్లితండ్రుల కు అవగాహన
- పౌష్టికాహారం – గుడ్లు, పాలు, పండ్లు
- నెలలో మూడుసార్లు వైద్య పరీక్షలు
- ప్రతి శని, ఆదివారాల్లో "క్లీన్ అండ్ గ్రీన్" కార్యక్రమం
- పచ్చని వాతావరణంలో ఆరోగ్యంగా పెరుగుతున్న విద్యార్థులు

దట్టమైన అడవులు... గుట్టల మధ్య వాగుల సమీపంలో చిన్న చిన్న గుడిసెలు... బాహ్యప్రపంచానికి దూరంగా జీవనం సాగిస్తున్న గొత్తికోయ గూడెలు. అక్షరజ్ఞానం లేకుండా, అడవులపై ఆధారపడి కాలం వెళ్లదీస్తున్న ఆ కుటుంబాల పిల్లలకు ఇప్పుడు విద్యారూపంలో ఒక వెలుగు కనిపిస్తోంది. బయక్కపేట ఆశ్రమ పాఠశాల నిర్వాహకులు గొత్తికోయ పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ముందడుగు వేశారు. 5 కిలోమీటర్ల దూరంలోని నీలాలతోగు, 6 కిలోమీటర్ల దూరంలోని ముసలమ్మపెంట, 15 కిలోమీటర్ల దూరంలోని మహముత్తారం, 25 కిలోమీటర్ల దూరంలోని పిట్టలతోగు (మహదేవన్   పురం సమీపం), 30 కిలోమీటర్ల దూరంలోని తాడ్వాయి సమీప గూడెల నుంచి పిల్లలను తీసుకుని ఆశ్రమ పాఠశాలలో చేర్పించారు

3



ఏటూరునాగారం క్రైం,ఫిబ్రవరి 15,(డీడీ9 వార్త):

## ప్రభుత్వ బడిలో చదవడం మా అదృష్టం అనేలా తీర్చిదిద్దుతాం

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- విద్య పై ప్రత్యేక దృష్టి సారించిన ప్రజా ప్రభుత్వం

7



## భద్రాద్రి తీరాన 'నది హారతి' వైభవం

- శివ-కేశవుల అనుగ్రహం పొందడం భక్తుల అదృష్టం: ఈవో దామోదర్ రావు
- భక్తులతో పులకించిన గోదావరి తీరం

6



# క్రీడలతో స్నేహభావం పెంపొందుతుంది

- గెలుపోవటము లను సమానంగా తీసుకోవాలి
- రైస్ మిల్లర్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్
- జవహర్ నగర్ లో వాలీబాల్ క్రీడలు ప్రారంభం



**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**
క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని రైస్ మిల్లర్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ అన్నారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వెంకటాపూర్ మండలం జవహర్ నగర్ గ్రామంలో జవహర్ నగర్ వాలీబాల్ ప్రీమియర్ లిగ్ సీజన్ 1 క్రీడలను ఆదివారం నిర్వహించారు. ఈ క్రీడలకు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ ముఖ్యఅతిథిగా హాజరై వాలీబాల్ క్రీడలను ప్రారంభించారు. ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకున్న ఆయన కాసేపు క్రీడకారులతో వాలీబాల్ ఆట ఆడారు. అనంతరం క్రీడాప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రవీణ్ క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని, క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. మహాశివరాత్రి పర్వదినాని పురస్కరించుకుని గ్రామంలో వాలీబాల్ క్రీడలు నిర్వహించడం అభినందనీయమని ఆయన నిర్వాహకులను కొనియాడారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, క్రీడలు శారీరక,మానసిక, ఉల్లాసానికి తోడ్పాటు అందిస్తాయని అన్నారు. యువత సన్మార్గంలో నడవాలనికోరారు. డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు బాదం ప్రవీణ్ కు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాలీబాల్ క్రీడల చీఫ్ ఆర్గనైజర్ కిరణ్, హతీష్, మనోజ్, భాస్కర్, రవి కుమార్, కార్తీక్ యూత్ నాయకులు పాల్గొన్నారు.

# పస్రా లో ఘనంగా సద్గురు సేవలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు

**గోవిందరావుపేట, ఫిబ్రవరి 15 (డిడి 9 వార్త)**
ఆదివారం పస్రా గ్రామంలో ఎల్‌హెచ్‌పీఎస్,మరియు బంజారా రైతు మిత్ర సంఘం ఆధ్వర్యంలో, పస్రా,సర్పంచ్ భూక్య సుమలత - సక్రు నాయక్ నివాసం వద్ద బంజారా కుల పెద్దల సమక్షంలో సద్గురు సేవలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా టెస్టజిల్లా అధ్యక్షులు భుక్య సక్రు నాయక్ మాట్లాడుతూ, సేవలాల్ మహారాజ్ ఆదర్శప్రాయుడు అని, ఆయన చూపిన సేవా మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని సూచించారు. బంజారా సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ నీతి, నిజాయితీతో జీవించాలని పిలుపునిచ్చారు.

అనంతరం ఎల్‌హెచ్‌పీఎస్ మండల అధ్యక్షుడు లకవత్ నర్సింహ నాయక్ మాట్లాడుతూ, సేవలాల్ మహారాజ్ జయంతి నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసే నిధులు జిల్లా కేంద్రాలకు మాత్రమే పరిమితం కాకుండా, మండలాల వారీగా పంపిణీ చేయాలని కోరారు. ప్రతి బంజారా తండాలో జయంతి వేడుకలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.



ఈ కార్యక్రమంలో పస్రా సర్పంచ్ భూక్య సుమలత, గోవిందరావుపేట సర్పంచ్ జోగా నాయక్, బద్రమ్మ, పిరమ్మ, మున్నా నాయక్, రఘురాం నాయక్, దేవా నాయక్, బాబు రావు నాయక్, రవి నాయక్, శెట్యా నాయక్, హంజీ నాయక్, బిక్యా నాయక్, ఉమేష్ నాయక్, శివరాం నాయక్, లక్కు నాయక్, హచ్చి, కైక, కౌశేల్య, బిచిని, కవిత పాల్గొన్నారు.

# మణుగూరు భద్రాద్రి స్టేడియంలో నిర్వహించిన ఎమ్ బి సి బాస్కెట్ బాల్ టోర్నమెంట్..

- ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు..
- యువత క్రీడలతో ముందుకు సాగాలని పిలుపు..
- గ్రామీణ ప్రాంతాల్లో క్రీడల అభివృద్ధి కి తనవంతు కృషి చేస్తామని హామీ.



**మణుగూరు. ఫిబ్రవరి 15 (డి డి 9వార్త)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం లోని పి వి కాలనీ లో గల భద్రాద్రి స్టేడియంలో

మణుగూరు బాస్కెట్‌బాల్ క్లబ్ ఆధ్వర్యంలో స్నేహపూర్వక ఎంబీసీ బాస్కెట్‌బాల్ టోర్నమెంట్ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... క్రీడలు యువతలో శారీరక దృఢత్వం, క్రమశిక్షణ,మరియు నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఆటగాళ్లతో మాట్లాడి వారికి ప్రోత్సాహం అందించారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడల అభివృద్ధికి అవసరమైన సదుపాయాలను అందించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.అనంతరం బాస్కెట్‌బాల్ కార్యనిర్వాహకులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కు జెర్సీని బహుకరించి తమ కృతజ్ఞతలను తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఏరియా జిఎం దుర్గం రామచందర్, మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, కూనవరం సర్పంచ్ ఎనిక శ్వేత, ఉప సర్పంచ్ కోటం మనోజ్ కుమార్, సమితి సింగారం ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, కూనవరం పంచాయతీ 10వ వార్డు సభ్యులు బర్ల శ్వేతన్, క్రీడాకారులు, నిర్వాహకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# గంగిశెట్టి సరస్వతి స్మారకార్థం కొడుకు ఉచిత నీటి పంపిణీ

- గంగిశెట్టి శ్రీనివాస్ సేవలు ఆభినందనీయం: అడిషనల్ కలెక్టర్ మహేందర్ జీ

**డీ డీ వార్త, ములుగు బ్యూరో :**
మహాశివరాత్రిని పురస్కరించుకుని రామప్ప దేవాలయంలో భక్తుల సౌకర్యార్థం కీ:శే: గంగిశెట్టి సరస్వతి జ్ఞాపకార్థం వారి కుమారుడు గంగిశెట్టి శ్రీనివాస్ దాతగా ఉచిత శుద్ధి చేయబడిన త్రాగునీటి కేంద్రాన్ని ములుగు అడిషనల్ కలెక్టర్ మహేందర్ జీ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత పది హేను సంవత్సరాలుగా రామప్పలో ఉచిత త్రాగునీరు అందించడం గొప్ప విషయమని మహేందర్ జీ అభినందించారు. కార్యక్రమంలో వెంకటాపూర్ తహసీల్దార్ గిరిబాబు, రామప్ప ఆలయ కమిటీ చైర్మన్ మిల్కూరి ఐలయ్య, ఈ.ఓ శ్రీనివాస్, రామప్ప ఆలయ కమిటీ సభ్యులు, ములుగు లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



# మహాశివరాత్రి సందర్భంగా నీలకంఠేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే పాయం దంపతులు..

- నియోజకవర్గ ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్ష..
- ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన అర్చకులు.

**మణుగూరు.ఫిబ్రవరి 15 (డి డి 9వార్త)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మణుగూరు లోని సుప్రసిద్ధ శ్రీ నీలకంఠేశ్వర స్వామి దేవాలయాన్ని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సతీసమేతంగా కలిసి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఆశీస్సులు పొందుతూ రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో, ఐశ్వర్యంతో ఉండాలని ప్రార్థించారు.పూజా కార్యక్రమాల అనంతరం వేద పండితులు ఎమ్మెల్యే దంపతులకు స్వామివారి తీర్థ ప్రసాదాలు మరియు ఆశీస్సులను అందజేశారు.

ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ఎమ్మెల్యే దంపతులకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, పాతూరి వెంకన్న , స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, కార్యకర్తలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## చల్వాయి,జడ్పీఎస్ఎస్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ విద్య పరిరక్షణ కమిటీ జిల్లా సమావేశం

**గోవిందరావుపేట, ఫిబ్రవరి 15 ( డి డి 9 వార్త)**

మండలం లోని చల్వై జెడ్పీఎస్సెస్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ విద్య పరిరక్షణ కమిటీ ములుగు జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకుడు నాగరాజ్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో పాల్గొని మాట్లాడిన బీసీ జేఏసీ ములుగు జిల్లా జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ, ప్రస్తుతం విద్యా రంగం కాషాయీకరణ మరియు ప్రైవేటీకరణ దిశగా సాగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యారంగంలో శాస్త్రీయ దృక్పథం, శాస్త్రీయ విద్యా విధానం అమలు కావడం లేదని, మూఢనమ్మకాలను పాఠ్యాంశాల్లో చేర్చడం బాధాకరమని అన్నారు. విద్యా రంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మేధావులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉద్యమకారులపై ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో మేధావులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, రాష్ట్రనాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుక

**గుండాల ఫిబ్రవరి 15 ( డి డి 9 వార్త).**

మండల కేంద్రంలో ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం నంగారభేరి రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్, బంజారా జిల్లా నాయకులు వాంకుడోత్ బికోజి మాట్లాడుతూ లంబాడీలలో జ్ఞాన జ్యోతిని వెలిగించిన గొప్ప ఆధ్యాత్మిక గురువు సేవాలాల్ మహారాజ్ అని కొనియాడారు. బంజారాల సాంస్కృతికి ఆధ్యాత్మికతను జోడిస్తూ దేశమంతా సంచరిస్తూ హితబోధ చేశారని అన్నారు. బంజారా సేనకు బలాన్ని చేకూర్చిన మహనీయ నేత సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని వారు పేర్కొన్నారు ప్రతి సంవత్సరం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గుండాల తండ, రోల్లగడ్డ తండా, నరసాపురం తండా గ్రామాల బంజారా సోదరి సోదరీమణులు పాల్గొన్నారు





# బయక్కపేట ఆశ్రమానికి ప్రగతివెలుగు...

- గొత్తికోయ పిల్లలకు విద్యాబుద్ధులు
- దట్టమైన అడవుల్లో గొత్తికోయ గూడెలు
- అక్షరజ్ఞానం లేక అడవులపై ఆధారపడి జీవనం
- 5–30 కి.మీ దూరం నుంచి పిల్లలకు అడ్మిషన్
- హెడ్మాస్టర్, ఉపాధ్యాయుల కృషితో తల్లితండ్రులకు అవగాహన
- పౌష్టికాహారం – గుడ్లు, పాలు, పండ్లు
- నెలలో మూడుసార్లు వైద్య పరీక్షలు

**ఏటూరునాగారం క్రైం,ఫిబ్రవరి 15,(డీడీ9 వార్త):**

దట్టమైన అడవులు... గుట్టల మధ్య వాగుల సమీపంలో చిన్న చిన్న గుడిసెలు... బాహ్యప్రపంచానికి దూరంగా జీవనం సాగిస్తున్న గొత్తికోయ గూడెలు. అక్షరజ్ఞానం లేకుండా, అడవులపై ఆధారపడి కాలం వెళ్లదీస్తున్న ఆ కుటుంబాల పిల్లలకు ఇప్పుడు విద్యారూపంలో ఒక వెలుగు కనిపిస్తోంది. బయక్కపేట ఆశ్రమ పాఠశాల నిర్వాహకులు గొత్తికోయ పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ముందడుగు వేశారు. 5 కిలోమీటర్ల దూరంలోని నీలాలతోగు, 6 కిలోమీటర్ల దూరంలోని ముసలమ్మపెంట, 15 కిలోమీటర్ల దూరంలోని మహముత్తారం, 25 కిలోమీటర్ల దూరంలోని పిట్టలతోగు (మహదేవన్‌పురం సమీపం), 30 కిలోమీటర్ల దూరంలోని తాడ్వాయి సమీప గూడెల నుంచి పిల్లలను తీసుకుని ఆశ్రమ పాఠశాలలో చేర్పించారు. అలాగే భూపాలపల్లి జిల్లాలోని దూదేకులపల్లి, గడ్డికామారం, వెంకటాపురం మండలం రోలుబండ, ఊట్లమట్టెవాడ మండలం బోడుచింతలపాడు, గోవిందరావుపేట మండలం దేవునిగుట్ట, బ్రిడ్జిగుంపు, మచ్చాపురం, జారుడుబండ, ప్రాజెక్ట్‌నగర్ సమీపంలోని సారలమ్మగుంపు ఊగూడెల నుంచి కూడా విద్యార్థులు ఇక్కడ చదువుతున్నారు.

**అక్షరజ్ఞానం నుంచి ఆత్మవిశ్వాసం వరకు**

గొత్తికోయ పిల్లలకు పాఠ్యబోధనతో పాటు నైతిక విలువలు, స్వచ్ఛత, క్రమశిక్షణ నేర్పిస్తున్నారు. ప్రతి శనివారం, ఆదివారం "క్లీన్ అండ్ గ్రీన్" కార్యక్రమాలు నిర్వహిస్తూ పర్యావరణంపై అవగాహన కల్పిస్తున్నారు. హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు గ్రామాలకు వెళ్లి పేరెంట్స్‌కు అవగాహన కల్పిస్తూ పిల్లలను పాఠశాలకు పంపేలా ప్రోత్సహిస్తున్నారు.

**పౌష్టికాహారం – ఆరోగ్య సంరక్షణ**

విద్యార్థులకు గుడ్లు, పాలు, పండ్లు వంటి పౌష్టికాహారం అందిస్తున్నారు. నెలలో మూడుసార్లు వైద్యపరీక్షలు నిర్వహిస్తూ వ్యాధులు సోకకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. పచ్చని చెట్ల నడుమ, ఆహ్లాదకర వాతావరణంలో పిల్లలు ఆరోగ్యంగా పెరుగుతున్నారు.

**క్రీడల్లోనూ ప్రతిభ**

చిన్న వయస్సులోనే ఈ పిల్లలు క్రీడల్లో రాణిస్తున్నారు. క్యారం, అర్చరీ, వ్యాసరచన, కుర్చీల ఆట వంటి పోటీల్లో పాల్గొని మండల స్థాయిలో విజయాలు సాధించారు. అధికారులు కూడా వారి ప్రతిభను అభినందించారు. ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం అత్యంత వెనుకబడిన ప్రాంతాల్లో ఒకటి. ఈ ప్రాంతానికి దూరంగా ఉన్న బయక్కపేట ఆశ్రమ పాఠశాల గొత్తికోయ పిల్లలకు ఆశాకిరణంగా మారింది. జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పీఓ, మంత్రి సీతక్క వంటి ప్రజా ప్రతినిధులు ఈ పాఠశాలను సందర్శించి మరింత సహకారం అందిస్తే పిల్లల భవిష్యత్తు ఇంకా మెరుగుపడుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. అడవుల్లో నివసిస్తున్న గొత్తికోయ పిల్లలు ఏ విషయంలోనూ తక్కువ కాదని, సరైన అవకాశాలు ఇస్తే వారు కూడా ఉన్నత స్థాయికి చేరగలరని ఈ ఆశ్రమ పాఠశాల నిరూపిస్తోంది.

# మణుగూరు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ పంపిణీ

**మణుగూరు. ఫిబ్రవరి 15 (డి డి 9వార్త)**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని దేవాలయానికి వచ్చే భక్తుల కోసం వాసవి క్లబ్ మణుగూరు వారి ఆధ్వర్యంలో..శ్రీ నీలకంఠేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో మజ్జిగ మరియు ప్రసాదం పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో.. మణుగూరు మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దొబ్బల వెంకటప్పయ్య, సమితి సింగారం గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, బొజ్జా త్రిమూర్తులు, ఎండి యాకూబ్ అలీ మరియు వాసవి క్లబ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. వాసవి క్లబ్ మణుగూరు వారు చేస్తున్న సేవలను



# వైరా బస్టాండ్ లో భక్తులకు అన్నదాన కార్యక్రమం

- అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన వనమా విశ్వేశ్వరరావు

**వైరా, ఫిబ్రవరి 15(డిడి9 వార్త ):**

స్థానిక లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహాశివరాత్రి రోజున కీర్తిశేషులు నాళ్ళ పుల్లయ్య నాగరత్నం జ్ఞాపకార్థం వారి కుమారుడు సాంబశివరావు నిర్మల దంపతులచే ఆర్టీసీ బస్టాండ్ దగ్గర మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ అన్నదాన కార్యక్రమాన్ని వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు మాజీ ఎంపీపీ కట్టా కృష్ణార్జునరావు 12 వ వార్డు నూతన కౌన్సిలర్ మాదినేని సునీత ఆదివారం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ సాంబశివరావు వారి నాన్నగారి పేరు మీద ఈరోజు అన్నదాన కార్యక్రమం చేపట్టటం మంచి కార్యక్రమం అని అన్నారు. అన్ని దానాల్లో కన్నా అన్నదానం ముఖ్యమైందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ అన్నదాన కార్యక్రమాల్లో భక్తులు 400మంది పైగా భక్తులు అన్నదాన



కార్యక్రమంలో పాల్గొని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు సెక్రటరీ చెరుకూరు శ్రీనివాసరావు లయన్స్ సభ్యులు నూకల శ్రీనివాసరావు నాళ్ల రమేష్ లత దంపతులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పొలడుగు వెంకటకృష్ణ.



గోవిందరావుపేట, ఫిబ్రవరి 15 ( డి డి 9 వార్త )

ములుగు జిల్లా కేంద్రంలోని డి.ఎల్.ఆర్. గార్డెన్స్‌లో నేడు( సోమవారం) ఉదయం 11 గంటలకు జిల్లా స్థాయి ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షులు పొలడుగు వెంకట కృష్ణతెలిపారు. ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆధ్వర్యంలో ఈ సమావేశం జరగనున్నదని, సమావేశానికి తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖల మంత్రి శ్రీమతి దనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని వెల్లడించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర, జిల్లా, మండల అనుబంధ సంఘాల నాయకులు, గ్రామ స్థాయి నాయకులు,సర్పంచులు,ఉపసర్పంచులు,యూత్ నాయకులు,మహిళా నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు అందరూ భారీ సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని మండల అధ్యక్షులు పొలడుగు వెంకటకృష్ణ కోరారు.



# రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది సుభిక్షంగా ఉండాలి

- స్నానాల లక్ష్మీపురం శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని దర్శించుకున్నా భట్టి దంపతులు


మధిర ఆర్సి న్యూస్,ఫిబ్రవరి 15,(డీడీ9 వార్త):

మహాశివరాత్రి సందర్భంగా ఖమ్మం జిల్లా వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని,మధిరలోని మృత్యుంజయ స్వామి దేవాలయాన్ని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు దంపతులు దర్శించుకున్నారు. దేవస్థానం వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి,గర్భగుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు దంపతులు వేద ఆశీర్వచనం అందుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు,ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలంగాణ రాష్ట ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది సుభిక్షంగా ఉండాలని, ప్రతి కుటుంబ ఆర్థిక స్థితి మెరుగై తెలంగాణ 2047 నాటికి ప్రపంచ స్థాయిలో ట్రీ మిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని పరమశివుని ప్రార్థించారు.

మహాశివరాత్రి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా శివాలయాలకు వచ్చే భక్తుల కోసం అవసరమైన అన్ని వసతులు, ఏర్పాట్లు ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. స్నానాల లక్ష్మీపురంలో మూడు రోజులపాటు జరిగే తిరునాళ్లకు భారీగా తరలివచ్చే భక్తులకు కూడా సమగ్ర ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. భట్టి విక్రమార్క వెంట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ,మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు,పట్టణ, మండల నాయకులు ఇతర ముఖ్య నాయకులు ఉన్నారు.

# మేడారం మత్స్యకారసొసైటిపై నిర్లక్షమెందుకో,,,?

- గుండ్లమడుగు, కొంగలమడుగు చెరువుల్లొ చేపల వేట,,,
- పెంచినచేపలను దుండగులు కొల్లగొట్టారని ఆరోపన,,,
- ఉపాదికోల్పోయి మత్సకార సంఘం యువకులు,,,
- ఆదుకోవాలనిఐ టి డి ఏ పీ ఓకు చైర్మెన్ సురేందర్ పిర్యాదు,,




ఏటూరునాగారం క్రైం డిడి 9 వార్త ఫిబ్రవరి 15

మేడారంలొని మత్సకార సొసైటిపై నిర్లక్షమెందుకో అని ఆ సంఘం చైర్మెన్ సిద్ధబోయిన సురేందర్ ఆరోపించారు ,,ఈసందర్బంగా ఐటి డి ఏ పీ ఓ చిత్రమిశ్రను కలిసి వినతిపత్రం సమర్పించారు ఈవినతిపత్రంలొ పలు అంశాలను తెలిపారు,,మేడారం ఏరియాలోని యువకులను పోగుచేసి మత్సకార సోసైటిగా ఏర్పాటుచేసినట్లు తొలిపారు గిరిజన మత్స్య సహకార సంఘం లిమిటెడ్ మేడారం వారికి నష్టపరిహారం చెల్లించాలి:సిద్ధబోయిన సురేందర్ అధ్యక్షులు శ్రీ సమ్మ క్క సారలమ్మ తాడ్వాయి మండలం మేడారం గ్రామంలో గిరిజన నిరుద్యోగులు యువ త స్వయం ఉపాధి కొరకు గిరిజన మత్స్య సహకార సంఘం లిమిటెడ్ (రిజిస్ట్రేషన్ నం.MLG14) సభ్యులు లక్ష చేప పిల్లలను కొనుగోలు చేసి గుండ్లమడుగు (కొంగలమడుగు) చెరువులో పెంచడం జరుగిందన్నారు సమ్మక్క సారలమ్మ మహా జాతర విస్తరణలో భాగంగా గుండ్ల మడుగు చెరువు కరకట్ట ను అధికారులు తెంపడం జరిగింది.మా సంఘమునకు, ఐబీ అధికారాలు అటవీ శాఖ అధికారులకు ఎలాంటి నోటీసులు జారీ చేయకుండా నే చెరువు కరకట్టను తెంపడం వల్ల చేప పిల్లలు చెరువు నుంచి బయటకు వెళ్లి పోయా యి.దీని వల్ల యువతకు ఉపాధికి నష్టం జరిగింది కనుకప్రభుత్వం నిరుద్యో గులకుస్వయం ఉపాధి అవకాశాలు లేనందున మా మత్స్య సహకార సంఘానికి నష్ట పరిహారం కల్పించాలని సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ అధికారి గారిని కలిసి విజ్ఞప్తి చేస్తూ చెరువు కరకట్ట నూతన నిర్మాణం చేయాలని కోరినారు.

# అమ్మా నాన్న చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు

- అనంతారం నూతన రామాలయ నిర్మాణానికి విరాళం
- ఒక లక్ష నూట పదహారు రూపాయలు విరాళం అందజేసిన ట్రస్ట్ చైర్మన్ జాడి మాధవరావు
- కరక గూడెం మండలంలోని శ్రీరంగాపురం ప్రాథమిక పాఠశాల కు 10000 విరాళం
- మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత

కరకగూడెం ఫిబ్రవరి 16 (డిడి 9 వార్త):




భద్రాద్రి,కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలంలో శివరాత్రి పర్వదినాన అమ్మ నాన్న చారిటబుల్ ట్రస్టు ద్వారా చైర్మన్ జాడి మాధవరావు వారి కుటుంబ సభ్యులు పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. మండలంలోని శ్రీరంగాపురం గ్రామంలో కీర్తి శేషులు జాడి చొక్కయ్య, లక్ష్మి దంపతుల కుమారులైన జాడి మురళీధర్ (రిటైర్డ్ ప్రొఫెసర్) నరసింహారావు( రిటైర్డ్ ప్రొఫెసర్) కోటేశ్వరరావు, రామనాథం, మాధవరావు గార్లు నగరంలో అనాధ ఆశ్రమం స్థాపించి చాలా కాలంగా ఎంతోమంది అనాధలకు ఆశ్రయం కల్పించి వారి ఉన్నతికి తోడ్పడ్డారు. వారు స్వంత మండలం మరియు స్వంత గ్రామం అనంతారంలో నిర్మాణంలో ఉన్న రామాలయం కు ఎంతోకొంత ఆర్థిక తోడ్పాటు అందించాలని ఉద్దేశంతో Rs 100116/ రామాలయ నిర్మాణ కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలకు వారు నూతనంగా ఏర్పాటు చేసిన అమ్మ నాన్న చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చెక్కును అందజేశారు. అలాగే శ్రీరంగాపురం గ్రామంలో ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి 10000 విరాళం అందజేశారు. మండలంలోని పదవ తరగతి విద్యార్థులకు పెన్నులు, ప్యాడ్లు, నోట్ బుక్స్ అందజేశారు. అలాగే వృద్ధులకు దుప్పట్లు కూడా అందజేశారు. స్వంత గ్రామాలపై శ్రద్ధ ఉంచి వారు అందించిన సహాయానికి గ్రామ పెద్దలు మరియు రామాలయ నిర్మాణ కమిటీ సభ్యులు, ప్రజలు వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో అనంతారం గ్రామ పెద్దలు, ప్రజలు, రామాలయ నిర్మాణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# శ్రీ శ్రీ శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్నఎమ్మెల్యే పాయం

- బంజార సమాజ అభివృద్ధికి సేవాలాల్ మహారాజ్ చేసిన సేవలు చిరస్మరణీయం..
- మహారాజ్ బోధనలు సమాజానికి మార్గదర్శకమన్న పాయం.

మణుగూరు. ఫిబ్రవరి 15 (డి డి 9వార్త)

శ్రీ శ్రీ శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు పట్టణం లోని శేషగిరినగర్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మహారాజ్ బోధనలు సమాజానికి మార్గదర్శకమని, ఆయన చూపిన సన్మార్గం సేవ, సత్యం, సమానత్వానికి ప్రతీక అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

ఈ సందర్భంగా మహారాజ్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి, భక్తులతో కలిసి ప్రార్థనలు చేశారు. బంజారా సమాజ అభివృద్ధికి సేవాలాల్ మహారాజ్ చేసిన సేవలు చిరస్మరణీయమని ఆయన కొనియాడారు.



ఈ కార్యక్రమంలో మణుగూరు మండల సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షురాలు అజ్మీర నిర్మల, నియోజకవర్గ అధ్యక్షులు ఇస్లావత్ కోటియా, సేవాలాల్ సేన మణుగూరు మండల మహిళా అధ్యక్షురాలు ఇస్లావత్ ద్వాలి, సేవలాల్ సేన మహిళా ఉప అధ్యక్షురాలు గుగులోత్ కవిత, సేవాలాల్ సేన మణుగూరు మండల అధ్యక్షులు గుగులోత్ రవి నాయక్, సేవాలాల్ సేన అధ్యక్షులు గుగులోత్ రమేష్మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, యువత మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# శివాలయాలకు బస్ సర్వీస్ ప్రారంభించిన జిఎం...

- ఇస్లావత్ రుక్మిణి సర్పంచ్ చంద్రుగొండ....

**అశ్వరావుపేట: ఫిబ్రవరి 15(డిడి 9 వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వరావుపేట నియోజకవర్గం, చంద్రుగొండ మండలం కేంద్రం లోని మహాశివరాత్రి సందర్భంగా ఈరోజు 15.02.2026 (ఆదివారం) నాడు అన్నపురెడ్డి పల్లి శివాలయం కు, శ్రీ నీలాద్రి ఆలయంకు, చంద్రుగొండ మండలం బెండాలపాడు కనిగిరి గుట్ల పైకి బస్సు సర్వీసులు వేయుటకు వచ్చిన జిఎం గారినీ కలిసిన చంద్రుగొండ సర్పంచ్ ఇస్లావత్ రుక్మిణి గారు...

ఈ సందర్భంగా ఆయనను కలిసి చంద్రుగొండ బస్టాండ్ గురించి చర్చించిన గ్రామ సర్పంచ్ గారు..

మా చంద్రుగొండలో నూతన బస్టాండును నిర్మించాలని.. బస్టాండు పరిసర ప్రాంతాలు శుభ్రం చేయాలని.. బస్టాండ్లో ప్రయాణించే సేవారికి బస్సులు ఆగే ఆగేవిధంగా చర్యలు చేపట్టాలని సర్పంచ్ గారు కోరడం జరిగింది. ఈ సందర్భంగా చంద్రుగొండ మండల నాయకులు కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు



# కుమార్తెకు ఉద్యోగం వచ్చిన సంతోషంలో శివుడికి వెండి కిరీటం సమర్పించిన తల్లిదండ్రులు

- యువత తమ లక్ష్యాలను సాధించి తల్లిదండ్రులకు గౌరవం తీసుకురావాలి
- బానోతు జ్యోతి - కొండ

**బోనకల్,ఫిబ్రవరి 15,(డీడీ9 వార్త):**

తమ కుమార్తెకు ఉద్యోగం రావడంతో ఆనందోత్సాహాల మధ్య భూక్యా వెంకటేశ్వర్లు-కిట్టమ్మ దంపతులు భక్తి భావంతో బోనకల్ గ్రామంలోని శంభు లింగేశ్వర స్వామివారికి వెండి కిరీటం సమర్పించారు. మహా శివరాత్రి సందర్భంగా.. శివాలయంలో బోనకల్ గ్రామ సర్పంచ్ బానోత్ జ్యోతి కొండ దంపతులతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులు, బంధువుల సమక్షంలో స్వామివారికి కృతజ్ఞతార్పణగా వెండి కిరీటం అందజేశారు. తమ కుమార్తె సాధించిన విజయానికి దైవకృపే కారణమని భావిస్తూ ఈ సమర్పణ చేసినట్లు దంపతులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి కొండ మాట్లాడుతూ.. యువత తమ లక్ష్యాలను సాధించి తల్లిదండ్రులకు గౌరవం తీసుకురావాలని ఆకాంక్షించారు.శివాలయంలో ఆలయ కమిటీ చైర్మన్ యార్లగడ్డ శ్రీను,ఆలయ పూజారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆ దంపతులకు ఆశీర్వాదాలు అందించారు.ఈ కార్యక్రమంలో.. గ్రామ పెద్దలు, ప్రజలు ,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజల హృదయాలు గెలిచిన వారే నిజమైన నాయకులు

- రాజకీయంలో పదవులు శాశ్వతం కాదు
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- సమిష్టి నిర్ణయాలతోనే మధిర పట్టణ అభివృద్ధి
- చైర్మన్ ఎంపికపై మంత్రి కొండా సురేఖ ప్రకటన చేస్తారు..
- విప్‌గా కోన ధని కుమార్ నియామకం



**మధిర ఆర్సి న్యూస్,ఫిబ్రవరి 15,(డీడీ9 వార్త):**

ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుని, వారి కష్టసుఖాల్లో తోడుండే వారే నిజమైన నాయకులుగా గుర్తింపు పొందుతారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఆదివారం మధిరలోని తన క్యాంపు కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ కౌన్సిలర్లతో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లను ఉద్దేశించి ఆయన దిశానిర్దేశం చేశారు.

**పదవులు వస్తుంటాయి.. పోతుంటాయి**

"రాజకీయంలో పదవులు అనేవి శాశ్వతం కాదు, అవి కేవలం తోకల వంటివి మాత్రమే" అని భట్టి వ్యాఖ్యానించారు. నాయకత్వం అంటే కేవలం అధికారం చెలాయించడం కాదని, ప్రజల హృదయాలను గెలుచుకోవడమని హితబోధ చేశారు. తనను నమ్మి ఓటు వేసిన డివిజన్ ప్రజలకు ఏ చిన్న ఆపద వచ్చినా, 'మా నాయకుడు ఉన్నాడు' అనే భరోసా కల్పించినప్పుడే ఒక కౌన్సిలర్ విజయం సార్థకమవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతాలకు కట్టుబడి, క్రమశిక్షణతో ప్రజలకు సేవ చేయాలని సూచించారు.

మధిర పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు చైర్మన్, కౌన్సిలర్లు అందరూ సమన్వయంతో పని చేయాలని డిప్యూటీ సీఎం కోరారు. వ్యక్తిగత నిర్ణయాలకు తావులేకుండా, పట్టణ ప్రయోజనాలే పరమావధిగా సమిష్టి నిర్ణయాలు ఉంటాయన్నారు.

**అధిష్ఠానం మాటే శిరోధార్యం**

మున్సిపల్ చైర్మన్ ఎంపికపై స్పందిస్తూ.. పార్టీ అధిష్ఠానం నిర్ణయానికి ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని భట్టి స్పష్టం చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జ్ మంత్రి కొండా సురేఖ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి పేరును అధికారికంగా ప్రకటిస్తారని వెల్లడించారు. అభ్యర్థి ఎంపికలో ఎలాంటి తారతమ్యాలు ఉండవని, అర్హత, పార్టీ విధేయత ఆధారంగానే ఎంపిక ఉంటుందని హామీ ఇచ్చారు.మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా పార్టీ నిర్ణయాలను అమలు చేసేందుకు మరియు కౌన్సిలర్లకు మార్గనిర్దేశం చేసేందుకు కోన ధని కుమార్ కు విప్ జారీ చేసే అధికారాన్ని అప్పగిస్తున్నట్లు భట్టి ప్రకటించారు.గెలిచిన నూతన కౌన్సిలర్లను ఈ సందర్భంగా అభినందించి సత్కరించారు. అదేవిధంగా ఎంతో కష్టపడి గెలిపించిన కాంగ్రెస్ కార్యకర్తలకు అభినందనలు తెలిపారు.

# శంభో హర హర శంఖర... !!

- కాటాపురం ఏరియ అంతా శివమయం,,,,
- పంబాపురం శివాలయంలో శివరాత్రి ఉత్సవాలు,,,
- పెద్దెత్తున మహజాతరకు ఏజెన్సిమండలాలనుంచి భక్తులు,
- ఉపవాసదీక్షల్లో భక్తులు ఆదివారం రాత్రంతా జాగారం,,
- ఈరోజురాత్రి 12 గంటలకు శివపార్వతులు కళ్యాణం,,,

**ఏటూరునాగారం క్రైం డిడి 9వార్త ఫిబ్రవరి 15**

శంభో హర హర మహదేవ శంఖర అనే నామస్మరణం మారుమ్రోగిపోయింది మహాశివరాత్రి పండుగలొ భాగంగా మండలంలోని కాటాపురం ఏరియ అంత్ శివ:నామస్మరణం మారుమ్రోగింది పంబాపురంలోని రాజరాజేశ్వరి(,శివ) ఆలయంలొ మహాశివరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు (దేవుడక్క)నాలి పుల్లక్క,, నాలి రవి ప్రదానపూరులు ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నారు, శివలయం అంతావిద్యుత్ లైట్లతొ అలంకరించారు,,పెద్ద ఎత్తున దుకాణాలు వెలిశాయి,,శివ,పార్వతుల కళ్యాణం కమనీయంగా జరిపించారు శివాలయంలొ ప్రత్యేకపూజలను నిర్వహించారు కళ్యాణానికి ఏజెన్సీలోని తాడ్వాయి గోవిందరావుపేట, గుండాల, దామెరతోగు,,మంగపేట కన్నాయిగూడెం మండలాల నుంచివేలాదిమంది భక్తులు తరలిపంబాపురం శివాలయం కు చేరుకున్నారు భక్తులు మొక్కుబడులను సమర్పించుకున్నారు ప్రజా ప్రతినిదులు,,మహిళాసంఘాలు యువతీ,,యువకులు, పంబాపురం సర్పంచు ముక్తిశ్రీనివాసు ఆద్వర్యంలొ కళ్యాణం జరిగింది మూడురోజుల పాటు ఈ ఉత్సవాలను నిర్వహిస్తారు శివపార్వతుల కళ్యానానికి ముందుగా 9,00 గంటలకు గంగాస్నానం చేసి ఊరిలోకి శివపార్వతులు చేరుకున్నారు ఆడబిడ్డలు,,దేవుడికి ఇలవెల్పుగా పండుగ చేసెవాల్లు దప్పుచప్పుల్లతొ ఎదుర్కొన్నారు,,,10 గంటలకు శివపార్వతుల కళ్యానానికి పూజారులు సిద్దంచేశారు దేవడక్క,,పూజారి రవి అన్ని ఏర్పాట్లను చేయగా రాత్రికళ్యాణం కమనీయంగా అంగరంగవైభవంగా చేశారు,,



# శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం లో ఘనంగా కళ్యాణోత్సవం

**పాలకుర్తి ఫిబ్రవరి 15(డిడి 9 వార్త)**

పాలకుర్తి పుణ్యక్షేత్రమైన శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారి (శివ పార్వతీల)దివ్య కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించబడింది. వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ సంప్రదాయబద్ధంగా కంకణధారణ, మాంగల్యధారణ, వరప్రసాద కార్యక్రమాలు నిర్వహించారు.

ఉదయం నుంచే ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, అలంకార సేవలు నిర్వహించగా, అనంతరం కళ్యాణ మండపంలో స్వామివారి దివ్య వివాహ మహోత్సవం జరిగింది. ఈ సందర్భంగా పరిసర గ్రామాలు మరియు జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామి వారి దివ్య దంపతులను దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు కళ్యాణోత్సవం సందర్భంగా దేవస్థానం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించగా, వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయ ప్రాంగణం విద్యుద్దీపాలంకరణలు, పుష్పాలంకరణలతో శోభాయమానంగా అలంకరించబడింది.

ఉత్సవాల నిర్వహణలో దేవస్థానం అధికారులు, అర్చకులు, వేద పండితులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు భక్తులు విశేషంగా సహకరించారు. భక్తుల రద్దీ దృష్ట్యా తగిన భద్రతా ఏర్పాట్లు కూడా చేశారు.



ఈ పుణ్యసందర్భంగా స్వామివారి కృపాకటాక్షాలు సమస్త ప్రజలపై ఉండాలని దేవస్థాన అధికారులు ఆకాంక్షించారు.

# ప్రెస్ యూనియన్ అశ్వాపురం నూతన కార్యవర్గం ఎన్నిక...

- అధ్యక్షుడిలు గా కల్లూరి నరసింహారావు, ప్రధాన కార్యదర్శిగా గడకారి రామకృష్ణ.
- జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయం: గౌరవ అధ్యక్షులు కూరపాటి చలపతిరావు.



అశ్వాపురం ఫిబ్రవరి 15 డిడి9 వార్త

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండల ప్రెస్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక విలేకరుల సమక్షంలో జరిగిన సమావేశంలో ప్రెస్ యూనియన్ నూతన బాధ్యులను ప్రకటించారు.

ప్రెస్ యూనియన్ అశ్వాపురం నూతన కార్యవర్గ వివరాలు:

గౌరవ అధ్యక్షులు: కూరపాటి చలపతి రావు(ప్రజా సాక్షి)

అధ్యక్షులు: కల్లూరు నరసింహారావు( దిశ పవర్)

ఉపాధ్యక్షులు: షేక్. నయీమ్( నేటి కేసరి)

ప్రధాన కార్యదర్శి: గడకారి రామకృష్ణ( తొలి వార్త)

కోశాధికారి: రామగిరి ఏకాంబరం(తెలంగాణం),

సహాయ కార్యదర్శి: కొల్లి నాగేశ్వరరావు(మెట్రో ఈవెనింగ్)

ప్రచార కార్యదర్శి: జిల్లేపల్లి ప్రకాష్ చారి(నినాదం)

కమిటీ సభ్యులు: గద్దల నాగేశ్వరరావు( మనస్సాక్షి గొంతుక ), సున్నం నరేష్(డిడి 9 వార్త), గద్దల గౌతమ్( మీ వార్త), బేతం రాము (నమస్తే వార్త), జూపల్లి ధ్రువ కుమార్( న్యూస్ 1). ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు కూరపాటి చలపతిరావు మాట్లాడుతూ.. జర్నలిస్టులందరూ ఐకమత్యంతో ఉండి వృత్తిపరమైన విలువలను కాపాడాలని సూచించారు. అనంతరం అధ్యక్షులు కల్లూరి నరసింహారావు మాట్లాడుతూ.. అశ్వాపురం మండలంలోని జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని, ప్రభుత్వం నుండి అందాల్సిన సంక్షేమ ఫలాలు ప్రతి విలేకరికి అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. కార్యవర్గ ఎన్నిక అనంతరం నూతన సభ్యులకు పలువురు మండల నాయకులు, తోటి జర్నలిస్టులు శుభాకాంక్షలు తెలిపారు.

# తొర్రూరు మున్సిపాలిటీ అధికార ప్రతిపక్షాల మధ్య పోరు ఏ పార్టీకి చైర్మన్ పదవి

పాలకుర్తి ఫిబ్రవరి 15(డిడి 9 వార్త)

తొర్రూరు మున్సిపాలిటీలో అధికార-ప్రతిపక్షాల మధ్య చైర్మన్ పదవి కోసం రాజకీయ పోరు ఆసక్తికరంగా మారింది. స్థానిక రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్న నేపథ్యంలో చైర్మన్ పదవి ఎవరికి దక్కనుందనే అంశంపై చర్చలు జోరందుకున్నాయి.

ప్రస్తుతం అధికార పార్టీ తమ సంఖ్యాబలం తక్కువ ఉన్నపటికీ ఎక్స్ ఎక్స్అఫిషన్ మద్దతు మరియు కౌన్సిలర్ల ఆధారంగా చైర్మన్ పదవిని నిలబెట్టుకోవాలని ప్రయత్నిస్తుండగా, ప్రతిపక్షాలు తమ కౌన్సిలర్ల ఐక్యంగా పోటీకి సిద్ధమవుతున్నట్టు సమాచారం. కొందరు కౌన్సిలర్ల వైఖరి కీలకంగా మారే అవకాశముంది. వారి నిర్ణయాలే చివరి ఫలితాన్ని నిర్ణయించనున్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు ముఖ్యంగా పార్టీ మార్పులు, క్రాస్ ఓటింగ్ అవకాశాలు, ఉన్నత నాయకత్వం జోక్యం వంటి అంశాలు పరిస్థితిని ప్రభావితం చేయవచ్చు. చైర్మన్ ఎన్నికలో ఒక్కో ఓటు కూడా కీలకంగా మారే పరిస్థితి నెలకొంది. ఇప్పటికైతే ఇరు వర్గాలు గెలుపు ధీమాతో ఉన్నప్పటికీ, తుది ఫలితం సంఖ్యాబలం ఆధారంగానే తేలనుంది. తదుపరి సమావేశం లేదా ఎన్నికల ప్రక్రియలో స్పష్టత వచ్చే అవకాశముంది.

# భద్రాద్రి తీరాన 'నది హారతి' వైభవం

- మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా గోదావరికి ప్రత్యేక పూజలు
- శివ-కేశవుల అనుగ్రహం పొందడం భక్తుల అదృష్టం: ఈవో దామోదర్ రావు
- భక్తులతో పులకించిన గోదావరి తీరం



భద్రాచలం, ఫిబ్రవరి 15 (డిడి9 వార్త):

దక్షిణ అయోధ్యగా విరాజిల్లుతున్న భద్రాచల దివ్యక్షేత్రంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని గోదావరి నదికి నిర్వహించిన 'నది హారతి' భక్తులను మంత్రముగ్ధులను చేసింది. ఆదివారం సాయంత్రం కరకట్ట వద్ద ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా సాగిన ఈ వేడుకలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశాల మేరకు శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఈవో దామోదర్ రావు పాల్గొన్నారు.

**శివ-కేశవుల అనుగ్రహం అనంతం:**

ఈ సందర్భంగా ఈవో దామోదర్ రావు మాట్లాడుతూ.. దేవతలు తేజోమయులని, వారికి హారతి రూపంలో తేజస్సును సమర్పించడం అత్యంత ప్రీతికరమని పేర్కొన్నారు. కాశీలో గంగా హారతి తరహాలోనే, భద్రాద్రిలో గోదావరి మాతకు హారతి ఇవ్వడం అభినందనీయమన్నారు. "గౌతమ మహర్షి తపస్సుతో శివుని జటాజూటం నుండి ఉద్భవించిన గోదావరికి, మహాశివరాత్రి నాడు హారతి ఇవ్వడం వల్ల భక్తులకు శివకేశవుల ఆశీస్సులు ఒకేసారి లభిస్తాయి. జన్మకో శివరాత్రి అనిపించుకునే ఈ మహాపర్వదినాన నది హారతిని దర్శించుకోవడం భక్తుల పుణ్యఫలం" అని ఆయన వివరించారు.

**ఆధ్యాత్మిక వాతావరణంలో విశేష పూజలు:**

భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం అధ్యక్షుడు రామవజ్జల రవికుమార్ ఆధ్వర్యంలో వేద మంత్రాల నడుమ కార్యక్రమం శాస్త్రోక్తంగా జరిగింది. గణపతి పూజ, దీపోత్సవం అనంతరం గోదావరి నదికి అష్టోత్తర శతనామార్చన నిర్వహించారు. లోక కల్యాణం కోసం ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో స్థానికులతో పాటు దేశ విదేశాల నుంచి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పునీతులయ్యారు.

కార్యక్రమం అనంతరం నోముల అనంతరెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు పులిహోర, శనగలు ప్రసాదంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి అవసరమైన పూజా సామాగ్రిని భద్రాచలం బట్టల షాపుల అసోసియేషన్ వారు సమకూర్చారు. ఈ వేడుకలో తహశీల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, పురోహితులు సురేష్ వర్మ, పవన్ కుమార్ వర్మ, అశోక్ కుమార్, కృష్ణమాచార్య, కారంబరి కృష్ణ శర్మ, రామాచార్యులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మరియు భక్తులు పాల్గొన్నారు.



# సేవాఘడ్ లో శివపార్వతుల కళ్యాణం

- హాజరైన మంత్రి సీతక్క

డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :

ములుగు జిల్లా ములుగు మండలం దేవగిరి పట్నం సేవాఘడ్ లో శివపార్వతుల కల్యాణం మరియు సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రి సీతక్క.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, స్థానిక సర్పంచ్, ఉపసర్పంచ్ తదితరులు పాల్గొన్నారు..

# పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి గారి ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం

పాలకుర్తి ఫిబ్రవరి 15(డిడి 9 వార్త)

పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామి వారి కళ్యాణ మహోత్సవం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించబడింది. ఈ పవిత్ర సందర్భంగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి గారి ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమంలో సుమారు 10,000 మంది భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు భక్తుల సౌకర్యార్థం విస్తృత ఏర్పాట్లు చేయబడగా, స్వచ్ఛమైన వాతావరణంలో అన్నదానం నిర్వహించబడింది ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు మాట్లాడుతూ, మహా శివరాత్రి వంటి పవిత్ర దినాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో ఆనందదాయకమని, ప్రజల ఆశీర్వాదాలతో ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి గారు మాట్లాడుతూ, భక్తుల సేవే భగవంతుని సేవ అని పేర్కొంటూ, ఈ మహా అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి కార్యకర్తకు కృతజ్ఞతలు తెలిపారు

ఈ కార్యక్రమంలో రాపాక సత్యనారాయణ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్ పాలకుర్తి మండల్ అధ్యక్షులు చాకలి ఐలమ్మ మార్కెట్ చైర్మన్ లౌడియా మంజుల భాస్కర్ పాలకుర్తి టౌన్ అధ్యక్షులు కమ్మగాని నాగన్న నియోజక యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్ నాయక్ యూత్ అధ్యక్షులు మాదాస్ హరీష్ ఇతర మండల నాయకులు స్థానిక నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.







## శ్రీ సంత్ సేవాలాల్ ప్రత్యేక పూజలో కాంగ్రెస్ యువ నాయకులు బిపి నాయక్

**బోనకల్,ఫిబ్రవరి15,(డిడి9 వార్త):**

బంజరారుల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ యువ నాయకులు బీపీ నాయక్ కుటుంబ సమేతంగా వారి స్వగ్రామం లోని ప్రముఖ సేవాలాల్ జెండా గద్దె వద్ద వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళర్పించారు.శ్రీ జగదంబి మాతకు ప్రత్యేక పూజలు చేశారు.



## వేయిస్తంభాల ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన కడియం కావ్య

**జనగామ ఫిబ్రవరి 15(డిడి 9 వార్త )**

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య చారిత్రక రుద్రేశ్వరస్వామి వేయిస్తంభాల దేవాలయంను సందర్శించారు. ఆలయంలో స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి పూజలు చేశారు.

మహాశివరాత్రి వేడుకల్లో భాగంగా నిర్వహించిన శివ-పార్వతుల కళ్యాణ మహోత్సవంలో ఎంపీ డాక్టర్ కడియం కావ్య పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, దేశంలో శాంతి, సుభిక్షం నెలకొనాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్వామివారిని ప్రార్థించారు. అనంతరం ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణలతో ఎంపీ గారికి ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం ఆలయ నిర్వహణ, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలపై అధికారులతో ఎంపీ మాట్లాడారు. శివరాత్రి సందర్భంగా ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చిన నేపథ్యంలో, ఏర్పాట్లు సమర్థవంతంగా నిర్వహించిన దేవస్థాన సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, దేవస్థాన అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## శంభో లింగేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా ప్రత్యేక పూజలు

# నిర్వహించిన గ్రామ సర్పంచ్ భానోత్ జ్యోతి కొండ దంపతులు

**బోనకల్,ఫిబ్రవరి15,(డిడి9 వార్త):**

మహాశివరాత్రి సందర్భంగా గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి , ఉప సర్పంచ్ కొండ దంపతుల

బోనకల్ గ్రామంలోని శంభులింగేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు ,గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి - కొండ దంపతులు స్వయంగా పాల్గొని స్వామి వారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు.

గ్రామ ప్రజల శ్రేయస్సు,మంచి వర్షాలు ,పంటల సమృద్ధి, గ్రామాభివృద్ధి మరియు ప్రజల ఆరోగ్య సౌఖ్యాల కోసం ఈ పూజలు చేపట్టినట్లు తెలిపారు.ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. మహిళలు, యువత, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని శివనామస్మరణతో కార్యక్రమాన్ని భక్తి భావంతో నిర్వహించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ జ్యోతి కొండ మాట్లాడుతూ... గ్రామ అభివృద్ధితో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు కూడా ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు. ప్రజల సహకారంతో బోనకల్‌ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని ఆమె పేర్కొన్నారు.

పూజల అనంతరం భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేయబడింది. కార్యక్రమం శాంతియుత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

ఈ కార్యక్రమంలో.. శివాలయం కమిటీ చైర్మన్ యార్లగడ్డ శ్రీను, బొమ్మకంటి రంగారావు , సహకార సంఘం మాజీ అధ్యక్షులు గుండపనేని సుధాకర్ రావు, మరియు

5వ వార్డు - పోటు వెంకటేశ్వర్లు దంపతులు,



6వ వార్డు - అంతోటి సునీత - రవి ప్రసాద్ దంపతులు,

8వ వార్డు - గుగులోతు శ్రావణి దంపతులు,

9వ వార్డు - జరుపుల లావణ్య - శివకృష్ణ దంపతులు,

మోర్ల శ్రీను ,

గంగుల పుల్లయ్య , దంపతులు,

యార్లగడ్డ చిన్న నరసింహ ,

టేకులపల్లి సాంబయ్య ,

పాండు , రంగా జనార్ధన్ దంపతులు,

వేమ లలిత, నిమ్మల సుజాత, చింతల పద్మ,

నిరోషా తదితర గ్రామ పెద్దలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రభుత్వ బడిలో చదవడం మా అదృష్టం అనేలా తీర్చిదిద్దుతాం

- **డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**
- **మధిర టీవీయం స్కూల్ 48వ పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు**
- **విద్య పై ప్రత్యేక దృష్టి సారించిన ప్రజా ప్రభుత్వం**
- **అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు**
- **రాష్ట్రవ్యాప్తంగా వంద 'యంగ్ ఇండియా' ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు**

**మధిర ఆర్సి న్యూస్,ఫిబ్రవరి 15,(డీడీ9 వార్త):**

భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాలలో చదవడం మా అదృష్టంగా విద్యార్థులు భావించే విధంగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతాం" అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆకాంక్షించారు. ఆదివారం ఖమ్మం జిల్లా మధిరలోని తేళ్ల వసంతయ్య స్మారక (టీవీఎం టీవీఎం) ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి సంఘం 48వ వార్షిక సమ్మేళనానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 48వ వార్షిక సంచికను ఆవిష్కరించిన ఆయన, విద్యా రంగంపై ప్రభుత్వం తీసుకుంటున్న ప్రత్యేక చర్యలను వివరించారు.

**అత్యాధునిక వసతులతో పాఠశాలల పునర్నిర్మాణం**

ప్రభుత్వ పాఠశాలలు అంటే కేవలం భవనాలు మాత్రమే కాదని, అవి విజ్ఞాన కేంద్రాలని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. బడ్జెట్‌లో విద్యకు పెద్దపీట వేస్తూ, ప్రభుత్వ పాఠశాలల మరమ్మతులు, డిజిటల్ విద్యా విధానం, తరగతి గదుల నిర్మాణం,



తాగునీటి వసతి, బాలికలకు ప్రత్యేక వసతులు, లైబ్రరీ వంటి మౌలిక సదుపాయాల కల్పన కోసం భారీగా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు.

**ప్రపంచంతో పోటీపడేలా 'యంగ్ ఇండియా' స్కూల్స్**

తెలంగాణ బిడ్డలు ప్రపంచ దేశాలతో పోటీపడేలా అంతర్జాతీయ ప్రమాణాలతో 100 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్' నిర్మాణాలను అత్యంత వేగంగా పూర్తి చేస్తున్నామని ఆయన వెల్లడించారు. నాణ్యమైన విద్య ద్వారానే సమాజంలో మార్పు వస్తుందని, అందుకే ప్రజా ప్రభుత్వం విద్యపై ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన స్పష్టం చేశారు.

**పూర్వ విద్యార్థులకు పిలుపు: సమాజానికి తిరిగివ్వండి**

ఈ సందర్భంగా పాఠశాల పూర్వ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. "మీరు ఈ స్థాయికి చేరుకోవడానికి కారణమైన పాఠశాలకు, ఈ సమాజానికి తిరిగి ఏమి ఇవ్వగలరో ఆలోచించండి" అని పిలుపునిచ్చారు. నేటి తరానికి స్ఫూర్తినిచ్చేలా పూర్వ విద్యార్థులు తమ అనుభవాలను పుస్తక రూపంలో తీసుకురావాలని సూచించారు. పెద్దల ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆయన కోరారు.

# సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు

- **సేవాలాల్ మహారాజ్ బోధనలు సమాజానికి మార్గదర్శం**
- **గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి - కొండ**

**బోనకల్,ఫిబ్రవరి 15,(డిడి9 వార్త):**

బంజారా సమాజ ఆధ్యాత్మిక గురువైన సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా బోనకల్ గ్రామంలోనీ గిరిజన కాలనీలో.. సేవాలాల్ జయంతి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి, ఉప సర్పంచ్ కొండ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి మహారాజ్ ఆశీస్సులు కోరుకున్నారు.

కార్యక్రమంలో 9వ వార్డ్ మెంబర్ జరుపుల లావణ్య శివకిష్ట దంపతులు మరియు గ్రామ పెద్దలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంతు సేవాలాల్ మహారాజ్ విగ్రహానికి పుష్పమాలలు సమర్పించారు. అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.

సర్పంచ్ జ్యోతి కొండ దంపతులు మాట్లాడుతూ... సంతు సేవాలాల్ మహారాజ్ బోధనలు సమాజానికి మార్గదర్శకమని, ఆయన చూపిన సత్యనిష్ఠ, సేవాభావం



ప్రతి ఒక్కరూ అనుసరించాలని పిలుపునిచ్చారు. గ్రామ అభివృద్ధి, సామాజిక ఐక్యత కోసం అందరూ కలిసికట్టుగా పని చేయాలని తెలిపారు. ఈ వేడుకలు భక్తి శ్రద్ధల మధ్య సంతోషంగా, శాంతియుత వాతావరణంలో కొనసాగాయి.